

# సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్యం

# శ్రీకృష్ణ

## మల్టీ స్పెషాలిటీ హాస్పటల్

వృత్తినే దైవంలా భావిస్తూ... వైద్యుడే దేవునితో సమానమని భావించే ప్రజలకు అతి తక్కువ ధరలకే అత్యాధునిక వైద్యం పంచుతూ.. లాభాపేక్షకు తావులేకుండా నిస్వార్థ వైద్య సేవలు అందించడంలో శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది అనడంలో అతిశయోక్తి లేదు. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని బైపాస్ వద్ద ఏడాది కిందట శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ అత్యాధునిక వైద్య పరికరాలతో నెలకొల్పగా, అతి సామాన్యులకు సైతం అన్ని రకాల కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తూ అందరిచేతా ప్రశంసలు అందుకుంటోంది. ప్రధానంగా క్రిటికల్ కేర్ కేసులు, ఎమర్జెన్సీ కేసులతో పాటు యాక్సిడెంటల్ కేసులకు అత్యాధునిక పద్దతుల్లో కొత్తగూడెం గుమ్మంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో వైద్య సదుపాయాలు అందిస్తోంది. ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్, తిరుపతిలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆర్థో ఆస్పత్రి బర్డ్ ఆస్పత్రిలో డిప్లొమేట్ ఇన్ నేషనల్ బోర్డులో సుశిక్షితుడు డాక్టర్ ఎన్.శైలేష్ కుమార్ సాధర్యంలో చక్కని వైద్య సేవలతో విరాజిల్లుతోంది. నడి నెత్తి ఎముక నుంచి బొటనవేలి ఎముక వరకు ఎలాంటి సమస్య వచ్చినా తన అపారమైన అనుభవంతో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రధానంగా కాంప్లికేటెడ్ కేసులు, ఫ్రాక్చర్ కేసులు, ఇన్‌ఫెక్షన్ అయిన గాయాలతో పాటు పోలియో, పుట్టుకతో వచ్చే కాళ్లు, చేతుల వంకర్లు, లిగమెంట్ సర్జరీస్‌తో పాటు జాయింట్ రీప్లేస్‌మెంట్‌ల తో ఈ ఆసుపత్రి పెట్టింది పేరుగా నిలుస్తోంది. స్థాపించిన అనతికాలంలోనే ఎన్నో మైలురాళ్లను దాటుకుని వందలాది ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేసిన శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ప్రస్థానంపై కెరటం ప్రత్యేక కథనం..

శామ్, అక్టోబర్27(కెరటం ప్రతినిధి)




- స్థాపించిన అనతికాలంలోనే మంచి పేరుప్రఖ్యాతలు..
- కొత్తగూడెం గుమ్మంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో వైద్యం
- అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్య సేవలతో ప్రజల మన్ననలు..
- ఇప్పటికే వందలాది ఆపరేషన్లతో సక్సెస్ రేట్
- ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎన్.శైలేష్‌కుమార్ సాధర్యంలో అత్యుత్తమ సేవలు..
- ట్రామా, ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్, అన్ని రకాల ఫీవర్ కేసుల్లో టాప్





## ఆధునిక వైద్యంతో ముందడుగు..

వైద్య రంగంలో ఎంతో అపార అనుభవం ఉన్న వైద్య బృందంతో నిర్వహించబడుతున్న శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాలైన కృష్ణ, వరంగల్, సూర్యాపేట, మహబూబాబాద్, నల్గొండ, కోదాడ, ములుగు తదితర ప్రాంతాల ప్రజలతో నేరుగా సంబంధాలను పెంచుకుంటూ వందలాది ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించిన ఘనత దక్కించుకుంది. అతి తక్కువ ధరలకే అన్ని రకాల వైద్య సేవలు అందిస్తూ పేదలకు ఆరోగ్యం పంచుతు న్నారు. క్రిటికల్ కేసులు, జనరల్ సర్జరీలు, ఆర్థోపెడిక్ కేసులతో పాటు అన్ని రకాల జ్వరాలతో పాటు సీజనల్ వ్యాధులు, హెర్నియా, గర్భసంచి, ఫైల్స్, 24గంటల కడుపులో నొప్పి, అన్ని రకాల ఎముకల సంబంధిత వ్యాధులకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నారు. అత్యవసర వైద్య సేవలు ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం వాసులకు కార్పొరేట్ స్థాయిలో అందించాలన్న సదుద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఈ ఆస్పత్రిలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారితో పాటు నిరుపేదలకు దాదాపు ఓపీ ఫీజులు లేకుండా కేవలం నామమాత్రపు ఖర్చుతో చికిత్స అందిస్తోంది.

**ఎం.బి.బి.ఎస్ సంగారెడ్డిలోని ఎం.ఎన్.ఆర్ మెడికల్ కళాశాలలో 2013లో పూర్తి చేశాను. అనంతరం ఏపీలోని తిరుపతిలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆర్థో ఆస్పత్రి అయిన బర్డ్ ఆస్పత్రిలో డిప్లొమేట్ ఇన్ నేషనల్ బోర్డు(డీఎన్‌బి)లో శిక్షణ తీసుకున్నాను. ఈ ఆస్పత్రిలో కేవలం ఆర్థోలో 450 పడకలు ఉంటాయి. అనంతరం ఏలూరులోని ట్రస్ట్ ఆస్పత్రిలో ఏడాది**

### ఆసియా ఖండంలోనే ప్రఖ్యాత ఆర్థో ఆస్పత్రిలో శిక్షణ...

**కాలం పాటు పనిచేశాను. తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఏడాది పాటు తన సేవలు అందించి ప్రస్తుతం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని బైపాస్ వద్ద ఏడాది కిందట శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌ను సొంతంగా ఏర్పాటు చేసి ఎంతో మంది నిరుపేదలకు, అభాగ్యులకు వైద్య సేవలు అందిస్తున్నారు.**







## వందలాది ఆపరేషన్లతో సక్సెస్ రేట్..

శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ స్థాపించిన ఏడాది కాలంలోనే వందలాది ఆపరేషన్లతో సక్సెస్ రేట్ సాధించింది. వాటిల్లో ప్రధానమైనవి కొన్ని పరిశీలిస్తే..

– సర్వారం గ్రామానికి చెందిన ఓ యువకుడు(30)కి కాలి బొటన వేలు తెగి వేలాడుతోంది. వెంటనే శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌ను సంప్రదించగా, అత్యాధునిక వైద్య సదుపాయం అందించి తిరిగి ఆ యువకుడికి కె-వైర్ వేసి ఫిక్స్ చేశారు. అనంతరం సిమెంట్ కట్టుతో మూడు వారాల తర్వాత తిరిగి యథాస్థితికి తీసుకొచ్చారు.

– చుంచుపల్లికి చెందిన ఓ వ్యక్తి(60) బైక్‌తో లారీని వెనుక నుంచి ఢీకొట్టడంతో లారీకి ఉండే హుక్కు ఆ వ్యక్తి నోట్లో గుచ్చుకోవడంతో దవడ మొత్తం రెండుగా చీలిపోయింది. ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎన్.శైలేష్‌కుమార్ సారథ్యంలో దాదాపు 2.30గ.ల పాటు శ్రమించి ఖమ్మం, విజయవాడ, హైదరాబాద్ నగరాలకే పరిమితమైన ప్లాస్టిక్ సర్జరీని విజయవంతంగా శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లోనే చేసి తిరిగి దవడను నిర్మించారు.

–మోకాలిలో బాల్ అరిగిపోయిన ఓ వృద్ధురాలు (90)కి సర్జరీ చేసి తిరిగి నడిచేలా చేశారు ఆస్పత్రి వైద్యులు. మరొకరికి తుంటిలో ఉండే బాల్‌కు రక్త ప్రసరణ ఆగిపోయి ఇబ్బందులు పడుతుండగా, సర్జరీ చేసి తిరిగి బాల్‌కు రక్త ప్రసరణ జరిగేలా చేశారు.

– కొత్తగూడెం పట్టణానికి చెందిన ఓ వ్యక్తి రైస్ మిల్లులో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బియ్యం తీసుకుని వెళ్తుండగా ట్రాలీ ఆటో మీద పడి కాలి తొడకు తీవ్రంగా గాయమయ్యింది. అతనికి కిడ్నీ సమస్య కూడా ఉండడంతో ముందుగా కిడ్నీ సమస్యను నయం చేసి ఆ తర్వాత తొడకు ఆపరేషన్ చేసి సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జ్ చేశారు.

– వెన్నునొప్పితో బాధపడుతున్న ఓ యువతి(28)కి డిస్క్ ఆపరేషన్ చేసి జీవితకాలం ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చికిత్స చేశారు శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు.

– తుంటిలో మూడో చోట్ల ఎముకలు విరిగిన ఓ మహిళ(38)కి సర్జరీ చేసి తిరిగి నడిపించారు.









